క్లుప్తంగా

ప్రతికాలనీకి సీసీరోడ్డు

హసన్‌పర్తి: రానున్న మూడేళ్లల్లో గల్లీగల్లీకి సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతానని కార్పొరేటర్ జక్కుల రజిత అన్నారు. 55వ డివిజన్ భీమారంలోని విద్వాన్ కాలేజీ ప్రాంతంలో సుమారు రూ.10లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు మంగళవారం ఆమె ప్రారంభించి, మాట్లాడారు. డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు అటికం రవీందర్, మాజీ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు, రైతు బంధు సమితి జిల్లా కార్యవర్గ సభ్యుడు విక్టర్‌బాబు, ఎర్రగట్టు దేవస్థాన చైర్మన్ చింతల లక్ష్మణ్, రాయకంటి సురేష్, శ్రీనివాస్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

‘దళిత బంధు’లో రాజకీయ జోక్యం తగదు

కాజీపేట: దళిత బంధు పథకంలో రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా చేయాలని టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి గంగారపు సుమన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 3వ తేదీన అన్ని జిల్లాల కలెక్టరేట్లను ముట్టడి చేయాలని కోరుతూ ముద్రించిన కరపత్రాలను కాజీపేట పట్టణంలో మంగళవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొండేటి తిరుపతి, పిల్లి ప్రసాద్, గంగారపు యశ్వంత్, గద్దల రఘు పాల్గొన్నారు.

మెట్టుగుట్టపై 27న వేలం

మడికొండ: ఫిబ్రవరిలో నిర్వహించే మహాశివరాత్రి ఉత్సవాలలో షాపుల ఏర్పాటుకు 27వ తేదీ శుక్రవారం వేలం నిర్వహించనున్నట్లు ఈఓ శేషభారతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 27వ తేదీ ఉదయం 11గంటలకు ఆలయ ప్రాంగణంలో లడ్డు పులిహోర, కొబ్బరి కాయల విక్రయం, కొబ్బరి చిప్పల ప్రోగు చేసుకొనుటకు, వాహన పార్కింగ్, చెరుకు బండి నిర్వహణకు దేవాదాయశాఖ అధికారులు, ఆలయ చైర్మన్ దువ్వ నవీన్ సమక్షంలో వేలం పాటలు నిర్వహించనున్నట్లు ఈఓ తెలిపారు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

వరంగల్ చౌరస్తా: వరంగల్ రామన్నపేట బట్టల బజారులోని వెంకటేశ్వర దేవస్థానంలో బుధవారం నుంచి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఈఓ రత్నాకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆలయ ప్రాంగణంలో బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్లను విడుదల చేశారు.


సమస్యలు పరిష్కరించండి

హన్మకొండ అర్బన్: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర 108 ఉద్యోగుల సంఘం నాయకుడు లకావత్ బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర మంత్రి హరీశ్‌రావును కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బాలాజీ నాయక్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 108 ఉద్యోగుల పెండింగ్ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవేందర్‌రావు, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రవీందర్‌గౌడ్, వరంగల్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

6 నుంచి శిక్షణ తరగతులు

ఖిలా వరంగల్: ఫిబ్రవరిరి 6 నుంచి 10వ తేదీ వరకు తెలంగాణ ప్రజా నాట్యామండలి సాంస్కృతిక శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాషిమియా పిలుపునిచ్చారు. ఈమేరకు మంగళవారం వరంగల్ శివనగర్‌లోని సీపీఐ కార్యాలయంలో ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు దామెర కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఫిబ్రవరి 6వ నుంచి 10వ తేదీ వరకు జరిగే సాంస్కృతిక శిక్షణ తరగతులకు పెద్ద ఎత్తున కళాకారులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గన్నారపు రమేష్, రవీందర్, దండు లక్ష్మణ్, బద్రి పైడిపల్లి, జన్ను రవి, సువర్ణ, సుప్రియ, మున్ని, బండారి లక్ష్మీ, రాజేశ్వరి, జన్ను రాజు, రజిత, శారత, మంజుల,స్వాతి, చిరంజీవి, ఆరోగ్యం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

‘ఏనుమాముల’ చైర్మన్‌గా దళితులను నియమించాలి



నయీంనగర్: వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా దళిత మహిళను నియమించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే అమలు చేయాలని ఎమ్మెస్పీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ మంద కుమార్ మాదిగ, మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు మన్నె బాబురావు డిమాండ్ డిమాండ్ చేశారు. మంగళవారం హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో ఎమ్మెస్పీ, ఎమ్మార్పీఎస్, మాల మహానాడు సంయుక్తంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. దళిత మహిళను చైర్మన్ చేయాలని సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేయకుండా అధికార పార్టీలోని ప్రజాప్రతినిధులు వేరే సామాజిక వర్గానికి చెందిన తమ అనుచరగణం కోసం ఆరాటపడుతున్నారన్నారు. రోస్టర్ విధానంలో మూడోసారి దళిత మహిళకే అవకాశం ఉందని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయకుంటే మార్కెట్ ఎదుట ఆందోళనలు చేస్తామన్నారు.

సామాజిక అవగాహన అవసరం



హన్మకొండ అర్బన్: మాట్లాడుతున్న సుధాకర్



విద్యారణ్యపురి: వివేకానంద పాఠశాలలో విజయకేతనం చూపుతున్న విద్యార్థినులు

హన్మకొండ అర్బన్ : ఆడపిల్లలకు సామాజిక అవగాహన తప్పనిసరి అని బాలల సంక్షేమ కమిటీ సభ్యులు డాక్టర్ పరికి సుధాకర్ అన్నారు. మంగళవారం జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని జులైవాడలోని తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆడపిల్ల మహాలక్ష్మి అని అన్నారు. చైల్డ్‌లైన్ నోడల్ కో ఆర్డినేటర్ ఇక్బాల్ పాషా మాట్లాడుతూ.. ప్రతి కుటుంబంలోని బాలికలు చదువుకోవాలన్నా రు. 18 సంవత్సరాలోపు బాలలు ఆపదలో ఉంటే 1098కి కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ రాగి కృష్ణమూర్తి, బి.రమేష్, జ్ఞానేశ్వరి, బి.రవి పాల్గొన్నారు.

విద్యతోనే బాలికల ఉన్నతి

కరీమాబాద్: చదువుకోవడం ద్వారానే బాలికలు ఉన్నత స్థాయిలో ఉంటారని లయన్స్ క్లబ్ వరంగల్ వారియర్స్ అధ్యక్షుడు మండల పరుశురాములు అన్నారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఉర్సు ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులు కుర్ర రమేష్‌బాబు, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, శ్రీకాంత్, కిషన్, అశోక్, సంధ్యారాణి, సాలార్, అభిషేక్ పాల్గొన్నారు.

అన్నిరంగాల్లో రాణించాలి

విద్యారణ్యపురి: బాలికలు అన్నిరంగాల్లో రాణించాలని నక్కలగుట్టలోని వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పాక వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులు దివ్య, సాయిప్రసన్న, వనితావాణి, స్వర్ణకుమారి, షభానా భాను, శ్రీలక్ష్మి, అనిత, పద్మ పాల్గొన్నారు.

కష్టపడిచదివితే ఉజ్వల భవిష్యత్

కష్టపడిచదివితే ఉజ్వల భవిష్యత్ సొంతమవుతుందని సామాజిక వేత్త నిమ్మల శ్రీనివాస్ అన్నారు. జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం హనుమకొండలోని లష్కర్ బజార్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో బాలికా చైతన్యం అనే అంశంపై ఆయన మాట్లాడారు. హ్యూమన్ రైట్స్ ఉమెన్ ప్రొటెక్షన్ యాక్టివ్ మెంబర్ మంజుల, ప్రధానోపాధ్యాయురాలు శైలజ పాల్గొన్నారు.

బాలికలు దేనిలో తక్కువ కాదు

కాశిబుగ్గ: బాలికలు దేనిలో తక్కువ కాదని శివనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ కాసం రాజు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి అన్నారు. మంగళవారం జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారుల అదేశాల మేరకు బాలికలకు ×ఝాన్సీ రాణి ఆత్మరక్షా ప్రశిక్షణ్¤ కరాటే తరగతులు ప్రారంభించారు. కార్యక్రమంలో లావణ్య, హెచ్ఎం శ్రీధర్, ఉపాధ్యాయులు ఉపేందర్, రవీందర్, భిక్షపతి, అంజయ్య, రాజ్‌కుమార్, కవిత, చంద్రకళ, కరాటే ట్రైనర్ సుమలత పాల్గొన్నారు.



ఉర్సు పాఠశాలలో మాట్లాడుతున్న పరశురాములు



కాశిబుగ్గ: విద్యార్థినులకు కరాటే నేర్పిస్తున్న ట్రైనర్

కోటలో వైభవంగా ఎల్లమ్మతల్లి బోనాలు



బోనాలు సమర్పిస్తున్న భక్తులు, కార్పొరేటర్

ఖిలా వరంగల్: ఎల్లమ్మ తల్లి విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించి ఏడాది పూర్తైన సందర్భంగా వరంగల్ మధ్యకోటలో మాజీ కార్పొరేటర్ బైరబోయిన దామోదర్‌యాదవ్ ఆధ్వర్యంలో ఎల్లమ్మతల్లి బోనాల పండుగను నిర్వహించారు. బోనాలతో ఆలయానికి వెళ్లిన భక్తులు, అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. స్థానిక కార్పొరేటర్ ఉమ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

కాజీపేట అర్బన్: హనుమకొండ హంటర్‌రోడ్డులోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నర్సక్కపల్లిలోని చైతన్య ఆవాస విద్యాలయం 1994–95 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ హంసరెడ్డి, నాటి ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు. ఈ సమ్మేళనంలో బోయిని రాజేందర్‌రెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, వట్టి రాజ్‌కుమార్‌రెడ్డి, రణధీర్‌రెడ్డి, రజనీకర్‌రెడ్డి, క్రాంతికుమార్, తదితరులు పాల్గొన్నారు.

రేపు వసంత పంచమి వేడుకలు

హన్మకొండ చౌరస్తా: ఈ నెల 26వ తేదీన సరస్వతీమాతా జన్మదినాన్ని పురస్కరించుకుని వసంత పంచమి వేడుకలను చిన్న పెండ్యాలలోని గుబులు వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంతంలోని రాయగూడెం మాతానగర్‌లోని సరస్వతీదేవీ ఆలయంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకుడు రామగిరి సోమలింగం తెలిపారు. హనుమకొండలోని కాకతీయకాలనీలోని ఆయన నివాసంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. వసంత పంచమి వేడుకలలో ఉదయం 4 నుంచి 6గంటల వరకు అభిషేకాలు, 9గంటల వరకు హోమాలు అనంతరం అక్షరాభ్యాసాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వేద పండితుల మంత్రోచ్చరణాల నడుమ సాగే పూజా కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై సరస్వతీమాతా అనుగ్రహం పొందాలని కోరారు. పూజా అనంతరం మహాన్నదాన కార్యక్రమం ఉంటుందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు.

రైల్వే టోర్నమెంట్ విజేత బుల్లెట్స్ టీం



విజేతలతో రైల్వే యూనియన్ నాయకులు

కాజీపేట రూరల్: కాజీపేట రైల్వే స్టేడియంలో మంగళవారం నిర్వహించిన రైల్వే క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్‌లో కాజీపేట సీసీసీ జట్టుపై 11 బుల్లెట్స్ జట్టు ఘనవిజయం సాధించింది. కాజీపేట రైల్వే ఇనిస్టిట్యూట్ కమిటీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జనవరి 17వ తేదీ నుంచి జరుగుతున్న రైల్వే ఎంప్లాయీస్ క్రికెట్ టోర్నమెంట్స్ ఫైనల్స్‌లో 11 బుల్లెట్స్ జట్టు–సీసీసీ జట్టు కాజీపేట ఫైనల్స్ మ్యాచ్‌ని రైల్వే మజ్దూర్ యూనియన్ సికింద్రాబాద్ జోన్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాస్ టాస్ వేసి ప్రారంభించారు. 11 బుల్లెట్స్ జట్టు ఫస్ట్ బ్యాటింగ్ చేసి 20 ఓవర్లకు 151 పరుగులు చేయగా తర్వాత సీసీసీ కాజీపేట జట్టు 110 పరుగులు చేసిందని రైల్వే ఇనిస్టిట్యూట్ కమిటి సెక్రటరి దేవులపల్లి రాఘవేందర్ తెలిపారు. రైల్వే కమ్యూనిటిహాల్‌లో ఈ నెల 26వ తేదీన బహుమతులు ప్రదానం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ నాయకులు ఇంతఅనిల్, నర్సింగరావు, బి.వీరన్న, జి.సుదాకర్, నారాయణ, రాజయ్య, రాజేశ్వర్, రఘు, ప్రవీన్, ప్రశాంత్, మాధవరావు, ప్రశాంత్, రవికిరణ్, మహేష్, సాయిరాజ్, ప్రవీణ్, సురేస్‌కుమార్, ప్రభాకర్, సదానందం, కుమార్, రవికుమార్ పాల్గొన్నారు.

అబ్దుల్ కరీం సేవలు ఆదర్శనీయం



విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ చేస్తున్న డీఈఓ

ఖిలా వరంగల్: నిజాం కాలంలోనే అడ్వకేట్ అబ్దుల్ కరీం పేదలకు ఇళ్ల స్థలాలు, హిందు శ్మశానవాటికలు, ప్రభుత్వ పాఠశాలకు ఉచితంగా స్థలాలు అందజేసిన మహానీయుడని జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి అన్నారు. మంగళవారం శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో దివంగత అడ్వకేట్ అబ్దుల్ కరీం ఎడ్యుకేషనల్, వెల్ఫేర్ ట్రస్ట్ వరంగల్ చైర్మన్ ఎంఏ ఖాలిక్ తన్వీర్ ఆధ్వర్యంలో ఎండీ ముషైహిద్ తహెసీర్ నేతృత్వంలో పాఠశాల హెచ్ఎం ఠాకూర్ శారదబాయ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో డీఈఓ వాసంతి ముఖ్యఅతిథిగా పాల్గొని, మాట్లాడారు. ఎంఈఓ నక్క విజయ్‌కుమార్, డీఈ శంకేశి మల్లికార్జున్, టీపీటీఎఫ్ మాజీ జిల్లా ప్రెసిడెంట్ సోమేశ్వర్‌లతో కలిసి అబ్దుల్ కరీం ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ ట్రస్ట్ ఏర్పాటు చేసిన ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను డీఈఓ ప్రా రంభించారు. ట్రస్టు ప్రతినిధులు ఆర్ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటుతోపాటు విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, కిట్లు పంపణీ చేయడం అభినందనీయమన్నారు. శాహీన్ బేగం, ఖాజా అబ్దుల్ బాసిత్, అజం పాషా, సాజిద్ హుస్సేన్, ముఖ్తదిర్ తాకీర్ పాల్గొన్నారు.

‘సఖి’ సేవలు వినియోగించుకోవాలి



పోస్టర్‌ను ప్రదర్శిస్తున్న సఖి ప్రతినిధులు, మహిళలు

హన్మకొండ: సఖి కేంద్రం సేవలను మహిళలు వినియోగించుకోవాలని జిల్లా కేస్ వర్కర్ వినీల అన్నారు. మంగళవారం హనుమకొండ భవాని నగర్‌లోని కమ్యూనిటీ హాల్‌లో జన శిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో మహిళల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో హనుమకొండలోని సఖి వన్ స్టాప్ కేంద్రం కేస్ వర్కర్ వి.వినీల, పారా మెడికల్ ఆఫీసర్ ఎ.సరిత మాట్లాడారు. మహిళలకు ఉచితంగా సాయం అందిస్తున్నామని వివరించారు. వివరాలకు 0870–2452112 ఫోన్ నెంబర్ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 181కు ఫోన్ చేయాలన్నారు. తిరుపతి, కల్పన పాల్గొన్నారు.

క్రైమ్ కార్నర్

తల్లి ఇద్దరు పిల్లలు క్షేమం..



తల్లి, పిల్లలను అప్పగిస్తున్న ఎస్సై శ్వేత

కాజీపేట: కుటుంబ తగాదాల నేపథ్యంలో ఇద్దరు చిన్నపిల్లలతో కలిసి ఇల్లు విడిచి వెళ్లిన ఓ వివాహితను పోలీసులు మంగళవారం రాత్రి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి ఆదేశాలతో ఎస్సై మాచర్ల శ్వేత కేసు విచారణను చేపట్టారు. ఈక్రమంలో వివాహిత పిల్లలతో హైదరాబాద్‌లో ఉన్నట్లుగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. బాపూజీనగర్ కాలనీకి చెందిన కంది అన్వేష్ ప్రైవేట్ పనులు చేసుకుంటూ భార్య, బిడ్డలతో జీవిస్తున్నాడు. ఈ నెల 15న అన్వేష్ పనుల నిమిత్తం బయటకు వెళ్లి ఇంటికి రాగా భార్య లావణ్య(26), పిల్లలు కనిపించలేదు. దీంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా.. టైలర్ షాపునకు వెళ్లిన వివాహిత కనిపించకుండా వెళ్లిన ఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు విజయవాడలో ఉండగా అదుపులోకి తీసుకుని మంగళవారం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. దర్గా కాజీపేట శివారులోని గాంధీనగర్ కాలనీకి చెందిన తాళ్ల మౌనిక (28) వన్ షాపింగ్ మాల్‌లో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తుంది. టైలర్ షాపునకు వెళ్లి వస్తానంటూ ఇంట్లో చెప్పి వెళ్లిన మౌనిక తిరిగి ఇంటికి చేరుకోలేదు. దీంతో భర్త ప్రసాద్ కాజీపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా విజయవాడలో గుర్తించి భర్తకు అప్పగించామని తెలిపారు.

వ్యక్తి మృతి

వరంగల్ క్రైం: సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్యాంక్ కాలనీలో నిర్మాణంలో ఉన్న శ్రీమావి సిగ్నెంట్ అపార్ట్‌మెంట్ భవనంపై నుంచి ప్రమాదవశత్తు కింద పడిన బీహార్‌కు చెందిన కమలాకాంత్ మిశ్ర(28) సోమవారం మృతి చెందినట్లు సుబేదారి ఇన్‌స్పెక్టర్ షూకుర్ తెలిపారు. ఆరు నెలలుగా భవనం సెంట్రింగ్ పనిచేస్తున్న మిశ్ర సోమవారం భవనంపై నుంచి పడటంతో తలకు బలమైన గాయాలయ్యాయి. ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి తమ్ముడు చంద్రకాంత్ మిశ్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతోందని మేయర్ గుండు సుధారాణి అన్నారు. మోక్షారామం ఫౌండేషన్ చైర్మన్ రామా శ్రీనివాస్‌తో కలిసి ఆమె వేడుకల్లో పాల్గొన్నారు. పోపా అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్ మార్కండేయుడి చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలవేసి పూజలు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



వరంగల్: మార్కండేయుని చిత్రపటానికి పూలమాల వేసిన మేయర్, తదితరులు



ఖిలా వరంగల్: మార్కండేయుని చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న పోపా అధ్యక్షుడు శ్రీనివాస్

న్యాయం చేయాలని వినతి

వరంగల్ అర్బన్: వరంగల్ ఉర్సు శివారు సర్వే నంబరు 220, 221లో 22 ఏళ్లుగా తమ సొంత స్థలాల్లో ఇళ్లను నిర్మించుకొని జీవనం కొనసాగిస్తున్నామని, కొందరు వ్యక్తులు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని న్యాయం చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం అడిషనల్ కమిషనర్ రవీందర్ యాదవ్‌కు వినతి పత్రం అందచేశారు. ఇంటి పన్నులు ఏళ్లుగా చెల్లి స్తున్నామని, బల్దియా సిబ్బంది నోటీసులు జారీ చేశారని, తప్పుడు పద్ధతిలో కొంత మంది వ్యక్తులు అక్రమించుకునేందుకు కుట్రలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

దళిత బంధు నిధులు విడుదల చేయాలి

హన్మకొండ అర్బన్ : దళిత బంధు కోసం ప్రభుత్వం కేటాయించిన రూ.17,700 కోట్ల నిధులను తక్షణమే విడుదల చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ డిమాండ్ చేసారు. ఈ మేరకు మంగళవారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా మంద సంపత్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు పారదర్శంగా అమలు జరగడం లేదని ఆరోపించారు. ఒక్క నియోజకవర్గంలో 100 శాతం పూర్తి చేసి, మిగతా వాటిలో మొదటి విడతగా 100 మంది చొప్పున కేటాయించారన్నారు. రెండో విడత 1500 మంది చొప్పున ఇస్తామని, ఇప్పుడు 500లకే కుదించడం సరికాదన్నారు. అర్హులైన దళితులందరికీ దళిత బంధు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి సాంబయ్య, ఉపాధ్యక్షుడు దూడపాక రాజేందర్, సహాయ కార్యదర్శి కనుక కావ్య, రాంకీ, రమేష్, సారంగం, చందర్, దుర్గ, శోభ, అనిత, మమత, కవిత, సుకర్ణ, రమ్య, రమ పాల్గొన్నారు.

కంప్యూటర్ శిక్షణ

నయీంనగర్: రిపబ్లిక్ డే సందర్భంగా 200 మంది పేద విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ ఇస్తామని ఈ అవకాశం మొదట వచ్చిన వారికి మాత్రమేనని సాఫ్టెక్ కంప్యూటర్స్ డైరెక్టర్ దండె మధుమిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు 92468 99300 ఫోన్ నంబర్ ద్వారా సంప్రదించాలని సూచించారు.

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే యువతకు న్యాయం



నయీంనగర్: దేశ ప్రజలు రాహుల్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతోనే యువతకు న్యాయం జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ 59వ డివిజన్ చెందిన పలువురు కేతిడి దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో నాయిని సమక్షంలో మంగళవారం పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కిరణ్, సందీప్, సాయి కృష్ణ, శివ, ఎండి.సైఫ్, వసంత్, రబ్బాని, అజీజ్, సమీర్, అమీర్, శివాజీ పాల్గొన్నారు.

ఎన్‌సీసీ కేడెట్లకు సర్టిఫికెట్ పరీక్ష

విద్యారణ్యపురి: హనుమకొండలోని ప్రభుత్వ మర్కజీ ఉన్నత పాఠశాలలో పదో బెటాలియన్‌కు సంబంధించిన ఎన్‌సీసీ కేడెట్లకు ఏ సర్టిఫికెట్ పరీక్షను మంగళవారం నిర్వహించారు. పదో బెటాలియన్ సీఓ అజయ్ ఆనంద్ కందూరి సందర్శించి, మాట్లాడారు. ఎన్‌సీసీతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, జాతీయ సమైక్యతా భావం పెంపొందుతాయని తెలిపారు. పాఠశాల హెచ్ఎం మాదాడి ఉమ, ఏఎన్ఓ వాసు తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

ఖిలా వరంగల్: వరంగల్ ఫోర్ట్‌రోడ్డులో 37,38 డివిజన్ల కార్పొరేటర్లు వేల్పుగొండ సువర్ణ, బైరబోయిన ఉమ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారుల నేతృత్వంలో మంగళవారం కల్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నరేందర్ హాజరయ్యారు. కార్యక్రమంలో బోగి సురేష్, బైరబోయిన దామోదర్ పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ

విద్యారణ్యపురి: హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకుల సంఘం(టీజీసీజీటీఏ టీఎస్) రూపొందించిన నూతన సంవత్సరం డైరీ(2023) మంగళవారం ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజారెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సంజీవయ్య, మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఎస్‌వీఎస్ చారి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూఏసీ డైరెక్టర్ డాక్టర్ రమేష్, నరేందర్‌రెడ్డి, సత్యనారాయణ ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎంపిక



సాయికుమార్

రామన్నపేట : ఎల్బీ కళాశాలలో బీఏ మొదటి సంవత్సరం చదువుతున్న సాయికుమార్ తమిళనాడు రాష్ట్రం తిరుచురాపల్లిలో జరిగే జూనియర్ జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికై నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆరుణ డి.హెచ్.రావు తెలిపారు. ఈ పోటీలు ఈ నెల 26 నుంచి 30వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు. సాయికుమార్‌ను కళాశాల పీడి ప్రభాకర్‌రెడ్డి, గేమ్స్ కమిటీ సభ్యులు రాజేశ్వర్‌రావు, శృతి, రజిని, సునీత అభినందించారు.

డబుల్ ఇళ్లు త్వరగా పూర్తి చేయాలి

ఖిలా వరంగల్: వరంగల్ 37వ డివిజన్ ఖిలా వరంగల్ శివారు దూపకుంట రోడ్డులో నిర్మిస్తున్న డబుల్ బెడ్రూం ఇళ్లను మంగళవారం తహసీల్దార్ ఫణికుమార్, కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణలతో కలిసి ఉన్నతాధికారులు సందర్శించారు. 2వేల ఇళ్ల పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులు సంబంధిత కాంట్రాక్టర్‌కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బోగి సురేష్,ఎలగం సత్యనారాయణ పాల్గొన్నారు.

నేడు నీటి సరఫరా బంద్

వరంగల్ అర్బన్: ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద ఫిల్టర్ మరమ్మతుల్లో భాగంగా బుధవారం వరంగల్ అండర్ రైల్వే గేట్ ప్రాంతంలో, పలు విలీన గ్రామాల్లో తాగునీటి సరఫరా బంద్ ఉంటుందని బల్దియా ఈఈ బీఎల్ శ్రీనివాస్ రావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ధర్మసాగర్ రిజర్వాయర్‌కు సమీపంలోని వాటర్ ఫిల్టర్ బెడ్ 60 ఎంఎల్‌డీ ఫిల్టరేషన్ ప్లాంట్ మరమతు పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. దీంతో వరంగల్ అండర్ రైల్వే గేట్ జోన్ పరిధి లోని ప్రాంతాలతో పాటు విలీన గ్రామాల్లో నీటి సరఫరా నిలిపివేయనున్నట్లు వెల్లడించారు.

వక్తృత్వ పోటీలు

ఖిలా వరంగల్: ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం వరంగల్ ఫోర్ట్ రోడ్డులో ఏఎస్ఎం మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రిన్సిపాల్ సుకుమారి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్–1, 2 యూనిట్స్ ప్రొగ్రాం అధికారులు విద్యా సరస్వతి, సుశృత నేతృత్వంలో విద్యార్థులకు ఓటు ప్రాముఖ్యత, యువత పాత్రపై వక్తృత్వ(వ్యాసరచన)పోటీలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ సుకుమారి హాజరై మాట్లాడారు. ఓటు హక్కు ఆయుధం లాంటిదన్నారు. ప్రపంచాన్నే మార్చేస్తుందని, యువత సమర్థవంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

విద్యార్థి సంఘాల ధర్నా

విద్యారణ్యపురి: హనుమకొండలోని గోపాల్‌పూర్ ప్రాంతంలో ప్రభుత్వ అనుమతి లేకుండా ఓ ప్రయివేట్ పాఠశాల నడుపుతున్నారని ఆరోపిస్తూ ఎస్ఎఫ్ఐ, బీఎస్ఎఫ్, బీసీ విద్యార్థిసంఘం ఆధ్వర్యంలో ఆ పాఠశాల ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. విద్యార్థులు ఆడుకునేందుకు స్థలం కూడాలేదని ఆరోపించారు. ఈ ధర్నాలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్, బీఎస్ఎఫ్ కేయూ అధ్యక్షుడు కల్లెపెల్లి ప్రశాంత్, బీసీ విద్యార్థి సంఘం కేయూ ఇన్‌చార్జ్ ఆరెగంటి నాగరాజు పాల్గొన్నారు.

సామాజిక సేవాభావాన్ని అలవర్చుకోవాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న వీసీ, తదితరులు

కేయూ క్యాంపస్: కుల సంఘాలు సామాజిక సేవాభావాన్ని అలవర్చుకోవాలని కాకతీయ యూనివర్సిటీ వీసీ రమేష్ అన్నారు. మున్నూరుకాపు డెవలప్‌మెంట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ నల్లాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను మంగళవారం కేయూలో వీసీ రమేష్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్నూరుకాపు డెవలప్‌మెంట్ ఫోరం బాధ్యులు ఎడ్ల రవి, విద్యావిభాగం డీన్ నీలం రామ్‌నాథ్‌కిషన్, రాజయ్య, అదనపు పరీక్షల నియంత్రణాధికారి జ్యోతి, డాక్టర్ శ్రీనివాస్, అశోక్‌బాబు, ఉప్పుల రవి, సాంబశివుడు పాల్గొన్నారు.